అసైన్డ్ భూమి
అగ్రిమెంట్‌లు
ఎఫ్ఐఆర్‌లు

బిగ్ దందాలో దారుణాలెన్నో!

ఒకే అంశంపై 2 ఎఫ్ఐఆర్‌లు నమోదు.. ఆన్‌లైన్‌లో ఒకటి, కోర్టుకిచ్చింది మరోటి

తొలి ఎఫ్ఐఆర్‌లో మార్పులు చేర్పులు.. తహసీల్దార్ పేరిటా 2 రకాల ఫిర్యాదులు

ఒకేసారి ఇచ్చినట్టుగా సీఐ రిసీవ్డ్ నోట్‌లు

బిగ్ బ్రదర్స్ ల్యాండ్ పూలింగ్

అసైన్డ్ భూమి... అగ్రిమెంట్లు... ఎఫ్ఐఆర్‌లు... రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్ గ్రామంలోని సర్వేనెంబరు 92లో ఉన్న సుమారు 300 ఎకరాల బిగ్ బ్రదర్స్ ల్యాండ్‌పూలింగ్ చుట్టూ తిరుగుతున్న పదాలు ఇవి. నిరుపేదల అసైన్డ్ భూమిని, ప్రభుత్వ భూమిని కొల్లగొట్టే కుట్ర జరుగుతుందంటూ 'నమస్తే తెలంగాణ' బాధ్యతాయుతంగా ఒక కథనాన్ని ప్రచురిస్తే రక్షించాల్సిన ప్రభుత్వ శాఖలు వ్యవహరించిన తీరు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

హైదరాబాద్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): నిబంధనల ప్రకారం అనధికారిక ఒప్పందాలు చెల్లవంటూ రైతులను చైతన్య పరిచి ఆ భూమిని రక్షించాల్సిన యంత్రాంగం ఆ అంశాలను మరిచి కొందరు వ్యక్తులను కాపాడే పనిలో నిమగ్నమవడం... తద్వారా చోటుచేసుకున్న హడావుడిలో తప్పిదాల పరంపర కొనసాగింది. ముఖ్యంగా ఈ సివిల్ వ్యవహారంలో రెవెన్యూ శాఖ ప్రేక్షక పాత్ర పోషించగా... పోలీసు శాఖ అంతా తమ భుజాలపై వేసుకొని 'నమస్తే తెలంగాణ'పై కేసు నమోదు చేయడంతో పాటు పలు ప్రకటనలతో బెదిరిస్తున్న తీరు 'దాల్‌మే కుచ్ కాలాహై!' అన్న అనుమానాలకు బలాన్ని చేకూరుస్తుంది. ఈ నేపథ్యంలో బిగ్ బ్రదర్స్ ల్యాండ్ పూలింగ్ వ్యవహారంలో పోలీసు అధికారుల వ్యవహారశైలి, ఎవరినో కాపాడేందుకు తాపత్రయపడటం ఆ తప్పిదాల్లోనే ప్రతిబింబించింది. 'నేరస్తుడు తప్పు చేసినప్పుడు తప్పకుండా ఏదో ఒక క్లూ వదిలి వెళ్తాడు' అనే నమ్మకం ఆధారంగా పోలీసు దర్యాప్తు కొనసాగుతుంది. అయితే అతి విశ్వాసం వల్లనో ఏమో ఈ వ్యవహారంలో పోలీసులు తప్పుమీద తప్పు చేయడమే కాదు; అనేక ఆధారాలు కూడా వదిలారు. నాదర్‌గుల్‌లో అసైన్డ్ భూములకు అక్రమ అగ్రిమెంట్లపై అక్టోబర్ 31న నమస్తే తెలంగాణ కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో స్థానిక తహసీల్దార్ కూడా, అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నట్టు పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదుపై కేసు కట్టే, ఎఫ్ఐఆర్ (ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు) నమోదు చేసే విషయంలో పోలీసులు అనేక పొరపాట్లు చేశారు. కేసు విచారణకు కీలకమైన ఎఫ్ఐఆర్ నమోదులోనే లోపాలున్నట్టు బయటపడింది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, ఇకనైనా దీన్ని సరిదిద్దుతారనే సదుద్దేశంతో, బాధ్యత గల పత్రికగా ఈ విషయాలను ప్రచురిస్తున్నాం.



ON REPORT
T.S.P.M. Orders 470,500
176 BNSS)
Year 2024 FIR No. 1228/2024 Date 31-10-2024

మొదటి ఎఫ్ఐఆర్

TIONREPORT T.S.P.M.Orders470,500
3and176(BNSS)
Year2024FIRNo.1228/2024Date31-10-2024

రెండవ ఎఫ్ఐఆర్

ఒకటే అంశం.. రెండు ఎఫ్ఐఆర్‌లు!

ప్రశ్న 1

సాధారణంగా ఒక అంశంపై ఒక నంబరుతో, ఒక ఎఫ్ఐఆర్‌ను మాత్రమే నమోదు చేయాల్సి ఉంటుంది. ఒకసారి ఎఫ్ఐఆర్‌ని కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేసిన తర్వాత దాన్ని మార్చే అధికారం పోలీసులకు లేదు. ఒకవేళ తప్పనిసరై మార్చాలనుకుంటే అందుకు తగిన పద్ధతిలో డీజీపీ నుంచి గానీ, కోర్టు నుంచి గానీ అనుమతి తప్పనిసరి. నిందితులకు అనుకూలంగా ఎఫ్ఐఆర్‌ని పోలీసులు మార్చే అవకాశం లేకుండా చేయడానికి ఈ నిబంధన విధించారు. అయితే బిగ్ బ్రదర్స్ ల్యాండ్ పూలింగ్ వ్యవహారంలో పోలీసులు ఏకంగా రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. రెండింటి నంబరూ ఒక్కటే 1228/2024. ఇదెలా సాధ్యం?

ఇప్పటికీ 'గుర్తు తెలియని వ్యక్తులు' ఎఫ్ఐఆర్

ప్రశ్న 2

పోలీసులు మొదట నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను సైట్‌లో అప్‌లోడ్ చేసారు. ఇందులో అనుమానితుల కాలమ్‌లో 'గుర్తు తెలియని వ్యక్తులు (అన్‌నోన్ పర్సన్స్)' అని పేర్కొన్నారు. దీని ఆధారంగానే 'నమస్తే తెలంగాణ' కథనం రాసింది. ప్రవీణ్‌రెడ్డి పేరును చేర్చే తాము ఎఫ్ఐఆర్ నమోదు చేసామని, గుర్తు తెలియని వ్యక్తులు అని పెట్టలేదని ఇవ తేదీన రాచకొండ ఎల్‌బీ నగర్ జోన్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. అయితే వెబ్‌సైట్‌లో ఇప్పటికీ 'గుర్తు తెలియని వ్యక్తులు' అన్న ఎఫ్ఐఆరే ఉంది. పోలీసులు మొదటనే ప్రవీణ్‌రెడ్డి పేరు చేర్చి ఉంటే మరి సైట్‌లో ఉన్న ఎఫ్ఐఆర్‌లో రాసిన 'గుర్తు తెలియని వ్యక్తులు' ఎవరు? ఎఫ్ఐఆర్‌ను మార్చడం చట్టవిరుద్ధమని పోలీసులకు తెల్వదా? తెలిసి కూడా తర్వాత ప్రవీణ్‌రెడ్డి పేరును అనుమానితుల కాలమ్‌లో చేర్చిన ఎఫ్ఐఆర్‌ను ఎలా ప్రచారంలో పెట్టారు? దాన్ని రాచకొండ డీసీపీ ఎలా సమర్థించారు?



7. Details of known/suspected/unknown accused with full particul
Serial No: 1
a) Name Some Unknown person (s)

మొదటి ఎఫ్ఐఆర్



s: 7. Detailsofknown/suspected/unknownaccusedwithfullpartic
SerialNo:1
a) Name Praveen Reddy

రెండవ ఎఫ్ఐఆర్

మండలం గారికి ఒక లెటర్ కూడా పంపించడం జరిగినది. నమస్తే తెలంగాణ పత్రిక లో పేర్కొన్నట్లు ప్రవీణ్ రెడ్డి పేరుని FIR లో నిందితుడి కాలములో (Colum) చేర్చలేదు అని మరియు గుర్తు తెలియని వ్యక్తి అని పేర్కొన్నారు అని ప్రచురించినారు, కానీ మాకు ఫిర్యాదు అందిన తేదినాడే FIR నమోదు చేసి తహశీల్దార్ బాలాపూర్ గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రవీణ్ రెడ్డి అనే వ్యక్తి పేరును FIR లో నిందితుడి కాలములో (Colum) చేర్చడం జరిగినది. ఈ కేసుకు సంబంధించి పూర్తి విచార కొనసాగుతుంది.

డీసీపీ పత్రికా ప్రకటన

రెండో ఎఫ్ఐఆర్‌పై సీఐ సంతకం

మొదటి ఎఫ్ఐఆర్

Signature of Officer in charge, Police Station
Name KEESARA NAGARAJU
Rank Inspector No 2517

ప్రశ్న 3

Signature of Officer in charge, Police Station
21/10/24
Name KEESARANAGARAJU
Rank Inspector No2517

రెండవ ఎఫ్ఐఆర్

మొదటి ఎఫ్ఐఆర్ కంప్యూటర్ జనరేటెడ్ డాక్యుమెంట్. అందువల్ల దానిమీద చివరలో 'సిగ్నేచర్ ఆఫ్ ఆఫీసర్ ఇన్‌చార్జి, పోలీసు స్టేషన్' అన్న చోట కేవలం సీఐ కేసర నాగరాజు పేరు, ర్యాంకు ఉంది. కానీ రెండో ఎఫ్ఐఆర్‌లో 'సిగ్నేచర్ ఆఫ్ ఆఫీసర్ ఇన్‌చార్జి, పోలీసు స్టేషన్' అన్నచోట సీఐ స్వయంగా కె.నాగరాజు అని సంతకం చేసి తేదీ కూడా వేసారు. ఎఫ్ఐఆర్‌ను మార్చకుండా చూడాల్సిన అధికారే, మార్చిన ఎఫ్ఐఆర్ మీద ఎలా సంతకం చేస్తారు?

రెండో ఎఫ్ఐఆర్ ఫాంట్‌కూడా మారింది..

ప్రశ్న 4

నిశితంగా పరిశీలిస్తే, మొదటి ఎఫ్ఐఆర్‌ను ఆదరాబాదరాగా, హడావుడిలో మార్చినట్టుంది. మొదటి ఎఫ్ఐఆర్‌లో ఇంగ్లిష్ టెక్స్ట్ ఒక ఫాంట్‌లో ఉండగా, రెండో ఎఫ్ఐఆర్‌కు వచ్చేసరికి అది వేరే ఫాంట్‌లోకి మారిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఒకే సాఫ్ట్‌వేర్‌ను వాడుతున్నప్పుడు, ఒకే పోలీసు స్టేషన్‌లో జనరేట్ అయిన ఎఫ్ఐఆర్‌లో ఫాంట్ ఎలా మారుతుంది? అలాగే మొదటి ఎఫ్ఐఆర్‌లో అనుమానితుడి (7ఎ) కాలమ్‌లో అన్‌నోన్ పర్సన్స్ అని ఉండగా, ఫిజికల్ ఫీచర్స్ - సెక్స్ అనే కాలమ్‌లో మేల్ అని ఉంది. రెండో ఎఫ్ఐఆర్‌లో అనుమానితుడి కాలమ్‌లో ప్రవీణ్‌రెడ్డి అని స్పష్టంగా పేర్కొనగా, సెక్స్ అనే కాలమ్‌ని బ్లాంక్‌గా వదలివేసారు.

Physical features, deformities and other details of the Suspect:

S. No.	Sex	Date/Year of Birth	Build
1	2	3	4
1	Male		

మొదటి ఎఫ్ఐఆర్

Physicalfeatures,deformitiesandotherdetailsoftheSuspect:

S. No.	Sex	Date/Yearof Birth	Build	He (e
1	2	3	4	
1				

రెండవ ఎఫ్ఐఆర్

మొదటి ఎఫ్ఐఆర్



FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
1. District Rachakonda P.S. Moinpet Year 2024 FIR No.
2. Acts & Sections(s) 330(2),331(4) BNS
3. a)Occurrence of Offence: Day Thursday Date & Time From
Date & Time To Prior To 31-10-2024 18:00:00
b) Information Received at P.S.: Date & Time 31-10-2024 19:00:00
General Diary Reference: Entry No 19 Date & Time
4. Type of Information: Written
5. Place of Occurrence:
FIRSTINFORMATIONREPORT T.S.P.M.Orders470,500
(Undersection173and176BNSS)
1. District Rachakonda P.S.Moinpet Year2024FIRNo.1228/2024Date31-10-2024
2. Acts&Section(s)330(2),331(4)BNS,
3. a)Occurrence of Offence:Day Thursday Date&TimeFrom
Date&TimeTo Prior To 31-10-2024 18:00:00 TimePeriod
b)InformationReceivedatP.S.: Date&Time31-10-2024 19:00:00
GeneralDiaryReference:EntryNo19 Date&Time31-10-2024 19:00:00
4.Typeofinformation:Written
5. PlaceofOccurrence:

రెండవ ఎఫ్ఐఆర్

ప్రశ్న 7

మొదటి ఎఫ్ఐఆర్‌లో తేదీ, టైమ్ కంప్యూటర్ పరిభాషలో '31-10-2024 19.00.00' అని ఉండగా, రెండో ఎఫ్ఐఆర్‌లో 31-10-2024 19.00 అని మాత్రమే ఉంది. సెకన్లను ఎగరగొట్టారు. రెండు ఎఫ్ఐఆర్‌లలోనూ నాదర్‌గుల్ ఇంగ్లిషు స్పెల్లింగుల్లో కూడా తేడా (కాపీ పేస్ట్) ఉంది. టెక్స్ట్ లో కూడా అనేకచోట్ల ఎడిట్ చేసిన ఆనవాళ్లున్నాయి.

posed for Land Pooling by HMDA, but the same coulc
n of Transfers) Act, 1977, no landless poor person sha
mortgage, exchange or otherwise. Whereas, in the inst
land in Sy.No. 92 of Nadergul village for developmen
92 of Nadergul village, Balapur Maindal, Ranga Reddy
ed in such activity by selling the land assigned to them

మొదటి ఎఫ్ఐఆర్

l Lands (Prohibition of Transfers) Act, 1977, no landless
shall acquire any assigned land either by purchase, gift,
stance case, it is learnt that one private person by name
f the villagers of land in Sy.No. 92 of Nadergul village
o being circulated with respect to land dealing in Sy.No.

రెండవ ఎఫ్ఐఆర్

తహసీల్దార్.. రెండు ఫిర్యాదులు?



RNMENT OF TELANGANA
VENUE DEPARTMENT)
TAHSILDAR :: BALAPUR
NGA REDDY DISTRICT
OFFICE OF THE TAHSILDAR
Yours faithfully
Tahsildar,
Balapur Mandal
TAHSILDAR
BALAPUR MANDAL
RANGA REDDY DISTRI

మొదటి ఎఫ్ఐఆర్

VERNMENT OF TELANG
(REVENUE DEPARTMENT
THE TAHSILDAR :: BALA
RANGA REDDY DISTRIC
nerate,
Yours faithfully
Tahsildar,
Balapur Mandal

రెండవ ఎఫ్ఐఆర్

ప్రశ్న 5

ఒక అంశంపై మండల మెజిస్ట్రేట్ స్థాయి అధికారి ఒకసారి ఫిర్యాదు చేయడమే అరుదు. కానీ నాదర్‌గుల్ భూముల విషయంలో మాత్రం తహసీల్దారు రెండు సార్లు ఫిర్యాదు చేసినట్టు పోలీసులు చూపిస్తున్నారు. మొదటి ఎఫ్ఐఆర్‌కు జత చేసిన ఫిర్యాదుపై తహసీల్దారు ఆఫీసు సీల్, చివర్లో తహసీల్దారు సంతకం, స్టాంపు ఉండగా, రెండో ఎఫ్ఐఆర్‌కు జత చేసిన ఫిర్యాదుపై మాత్రం తహసీల్దార్ ఆఫీసు సీల్, చివర్లో స్టాంపు లేవు. తొలి ఫిర్యాదులో గుర్తు తెలియని వ్యక్తులు అని ఉండగా, రెండో ఫిర్యాదులో మాత్రం ప్రవీణ్‌రెడ్డి అని ఉంది. ఒకదానిపై అధికారిక ముద్రలు (సీల్) ఎందుకున్నాయి? రెండోదానిపై ఎందుకు లేవు?



Tahsildar,
Balapur Mandal

మొదటి ఎఫ్ఐఆర్

Tahsildar,
Balapur Mandal

రెండవ ఎఫ్ఐఆర్

రెండూ ఒకే టైమ్‌లో ఎలా వచ్చాయి?

ప్రశ్న 6

తహసీల్దార్ ఇచ్చిన రెండు ఫిర్యాదులను ఒకేరోజు ఒకే సమయంలో (రిసీవ్డ్ ఆన్ 31/10/24 ఎట్ 1900 హెచ్ఆర్ఎస్) స్వీకరించినట్టు సీఐ వాటిమీద నోట్ రాసి సంతకం కూడా చేసారు. ఇంతకీ రెండు ఫిర్యాదులూ తహసీల్దారే ఇచ్చారా? అసలు ఒకే అంశంపై తహసీల్దారు ఒకే సమయంలో రెండు ఫిర్యాదులు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? ఇస్తే రెండు ఫిర్యాదులు ఎందుకు ఇస్తున్నారని సీఐకి అనుమానం రావాలి కదా! మొదటి ఫిర్యాదులోని తహసీల్దారు సంతకానికి, రెండో ఫిర్యాదులోని తహసీల్దారు సంతకానికి నడుమ గుర్తించగలిగిన కొన్ని తేడాలు కనిపిస్తున్నాయి.

ఎఫ్ఆర్‌ను మార్చడం చట్ట విరుద్ధం. నేరం. మరీ అత్యవసరమైతే కోర్టు అనుమతితో తప్ప ఎఫ్ఐఆర్‌ను మార్చడం కుదరదు. అలాంటప్పుడు రెండో ఎఫ్ఐఆర్ ఎలా తయారైంది అన్నది ప్రశ్న. అంతేకాకుండా 'గుర్తు తెలియని వ్యక్తులు' పేరుతో ఉన్న మొదటి ఎఫ్ఐఆర్ ఆన్‌లైన్‌లో ఇప్పటికీ కనిపిస్తుండగా, పోలీసులేమో తాము ఎఫ్ఐఆర్‌లో ప్రవీణ్‌రెడ్డి పేరును ముందే పెట్టినట్టు ప్రకటన చేసారు. ఇంతకీ ఇందులో ఏది అసలైన ఎఫ్ఐఆర్, పోలీసులు దేన్ని కోర్టుకు సమర్పిస్తారు?

ఎంజేపీ పాఠశాలలో విద్యార్థి మృతి

ఐదుగురిపై సస్పెన్షన్ వేటు

షేక్ ఆయాన్(ఫైల్)

నిర్మల్ అర్బన్/చెన్నూర్, నవంబర్ 5: నిర్మల్ పట్టణంలోని మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే(ఎంజేపీ) పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న దిలావర్‌పూర్ మండలం లోలం గ్రామానికి చెందిన షేక్ ఆయాన్ హుస్సేన్ (14) మంగళవారం మృతి చెందాడు. తెల్లవారుజామున తోటి విద్యార్థులతో గ్రౌండ్‌కు వెళ్లిన ఆయాన్ వణుకు వస్తున్నదని పీఈటీకి చెప్పాడు. రెస్ట్ రూంలోకి తీసుకెళ్లగా ఫిట్స్ రావడంతో స్థానిక ఏరియా దవాఖానకు తరలించారు. అప్పటికే ఆయాన్ హుస్సేన్ మరణించినట్టు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న మృతుడి తల్లిదండ్రులు, బంధువులు పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో విధుల్లో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ సంతోష్, వాచ్‌మన్ అరుణ్, కేర్ టేకర్ రమేశ్, స్టాఫ్ నర్సు సుజాతతోపాటు పీఈటీ పెంటన్నను సస్పెండ్ చేస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రకటించారు. ఆర్‌సీవో గోపీచంద్‌పై చర్యలకు ప్రతిపాదనలు పంపిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థి మృతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపం తెలిపి.. రూ. 2లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆకాశ్, అరుణ్ మంగళవారం అస్వస్థతకు గురికావడంతో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.

వెంటిలేటర్‌పై గురుకులం!

మొదటిపేజీ తరువాయి...

ఏడో తరగతి చదువుతున్న ప్రశాంత్(13) అనే విద్యార్థి మరణించిన విషయం తెలిసిందే. వరుస ఘటనలు జరిగినప్పుడే ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకొని ఉంటే గురుకులాలు మెరుగయ్యేవి. తాజాగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో మరో ఘటన చోటు చేసుకున్నది. వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌తో 60మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. అందులో ముగ్గురిని నిమ్స్‌కు తరలించగా ఓ విద్యార్థిని ప్రస్తుతం వెంటిలేటర్‌పై చావుబతుకులతో పోరాడాల్సిన పరిస్థితి వచ్చింది.

భయాందోళనలో విద్యార్థినుల తల్లిదండ్రులు

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 31 దీపావళి రోజున ఫుడ్‌పాయిజన్ జరిగింది. మొదట 30 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. రెండు, మూడు రోజుల్లో బాధిత విద్యార్థినుల సంఖ్య 60కి చేరింది. 31న రాత్రి కొంతమంది విద్యార్థులను వాంకిడి పీహెచ్‌సీకి తీసుకెళ్లి చికిత్స అందించారు. అక్కడా ఫలితం లేకపోవటంతో నవంబర్ 1న ఆసిఫాబాద్ జిల్లా దవాఖానకు, అదే రోజు రాత్రి మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ఆరోగ్యం మెరుగుపడని ఆరుగురు విద్యార్థినులను మంచిర్యాలలోనే ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించి వైద్యం అందించారు. ఇలా విద్యార్థినులను దవాఖానల చుట్టూ తిప్పిస్తూ వారి ప్రాణాలతో అధికారులు చెలగాటమాడారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంచిర్యాల ప్రైవేట్ దవాఖానలో చేరిన ఆరుగురిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో మహాలక్ష్మి (8వ తరగతి), జ్యోతి (9వ తరగతి)ని సోమవారం నిమ్స్‌కు పంపించారు. జ్యోతి కిడ్నీల్లో క్రియాటిన్ లెవల్స్ పెరిగినట్టు గుర్తించిన వైద్యులు ఆమెకు డయాలసిస్ చేసి, చికిత్స అందించారు. ప్రస్తుతం జ్యోతి పరిస్థితి కుదుటపడుతున్నదని రెండు,మూడు రోజుల్లో పూర్తిగా కోలుకుంటుందని కుటుంబసభ్యులు తెలిపారు. మరో విద్యార్థిని మహాలక్ష్మి సైతం కోలుకుంటున్నట్టు తెలిసింది. కాగా, మంచిర్యాల ప్రైవేట్ దవాఖానలో వెంటిలేటర్‌పై చికిత్స పొందిన చౌదరి శైలజ ఆరోగ్య పరిస్థితి కుదుటపడకపోవడంతో మంగళవారం ఉదయం ఆమెను సైతం నిమ్స్‌కు తరలించారు. ఈ అమ్మాయికి సైతం కిడ్నీల్లో క్రియాటిన్ లెవల్స్ పెరుగుతున్నట్టు వైద్యులు చెప్పారని కుటుంబసభ్యులు తెలిపారు. ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉన్న శైలజ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. ఈ క్రమంలో ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురైన బాధిత విద్యార్థినుల కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. కాగా, పాఠశాలలో 590 మంది విద్యార్థినులుండగా.. ఫుడ్ పాయిజన్ ఘటనతో తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకెళ్తున్నారు. ప్రస్తుతం 100మంది విద్యార్థినులు కూడా పాఠశాలలో లేరని సిబ్బంది చెప్పారు.

మంత్రి కొండా సురేఖ నిందలు

నిమ్స్‌లో విద్యార్థులను పరామర్శించిన అనంతరం కొండా సురేఖ మాట్లాడిన తీరుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ఇంటి నుంచి తెచ్చుకున్న అప్పాలు తినడంతోనే పిల్లలు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఇదిలా ఉండగా, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు విద్యార్థినులను పరామర్శించిన క్రమంలో 'హాస్టల్‌లో అన్నం బాగా లేదు.. నూకల అన్నంపెట్టారు.. అది తిన్న వెంటనే వాంతులు అయ్యాయి' అని విద్యార్థినులు వివరించారు. ఒకవైపు బాధిత విద్యార్థులే వారు తిన్న ఆహారంపై వివరణ ఇవ్వగా, మంత్రి అందుకు భిన్నంగా నిందలు వేస్తూ మాట్లాడటం విశేషం.

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినికి ధైర్యం చెబుతున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, కొప్పుల ఈశ్వర్

సర్కారును కదిలించిన హరీశ్

హైదరాబాద్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): ఫుడ్‌పాయిజన్‌తో తీవ్ర అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థినులను మాజీ మంత్రి హరీశ్‌రావు పరామర్శించటంతో సర్కారులో కదలిక వచ్చింది. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న విద్యార్థి శైలజతోపాటు తీవ్ర అస్వస్థతకు గురైన జ్యోతి, మహాలక్ష్మిని మాజీ మంత్రి మంగళవారం ఉదయం పరామర్శించారు. స్వయంగా వారితో మాట్లాడి భరోసా ఇచ్చారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఈ విషయం తెలుసుకున్న సర్కారు అప్రమత్తం అయ్యింది. అప్పటి వరకు రాహుల్‌గాంధీ పర్యటనలో బిజీబిజీగా ఉన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ హడావుడిగా దవాఖానకు చేరుకున్నారు. చికిత్స పొందుతున్న విద్యార్థినులతో మాట్లాడారు. ఆ తర్వాత వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా నిమ్స్ డైరెక్టర్ బీరప్పతో ఫోన్‌లో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.

సమీక్షించని సీఎం..

గిరిజన సంక్షేమ శాఖను తనవద్దే అంటిపెట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డి దాదాపు 450మంది విద్యార్థినులు ఫుడ్‌పాయిజన్‌తో అస్వస్థతకు గురైనా పట్టించుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా మంచిర్యాల జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సోమవారం పలు సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులను సీఎం రేవంత్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లి.. డైట్ చార్జీల పెంపుపై కృతజ్ఞతలు చెప్పించారు. అదే సమయంలో తమ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తున్నట్టు సీఎం విద్యార్థులకు చెప్పారు. కానీ, నాలుగైదు రోజులుగా మంచిర్యాల పక్కనే ఉండే ఆసిఫాబాద్ జిల్లాలో ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు అస్వస్థత గురైన విషయం సీఎంకు తెలియదా? తెలిసినా లైట్‌గా తీసుకున్నారా? అనేది సర్వత్రా చర్చ జరుగుతున్నది. మరోవైపు విద్యార్థులు అస్వస్థతకు గురైనప్పటికీ సర్కారు పట్టించుకోకపోవడంపై తల్లిదండ్రులు మండిపడుతున్నారు. సర్కారు తీరును గిరిజన సంఘాల నాయకులు సైతం తప్పుబడుతున్నారు. నిరుపేద గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని భగ్గుమంటున్నారు.

మా బిడ్డ పానాలు కాపాడుండ్రి సారు

మా బిడ్డ శైలజ. అక్టోబర్ 31న నా బిడ్డకు ఆరోగ్యం బాగోలేదని పాఠశాల నుంచి ఫోన్ వచ్చింది. వాంకిడి దవాఖానలో చూపించి మరునాడే ఆసిఫాబాద్ ప్రభుత్వ దవాఖానకు తీసుకుపోయిండ్రు. అక్కడా ఆరోగ్యం మెరుగుపడలేదని అదే రోజు రాత్రి మంచిర్యాల దవాఖానకు పంపిండ్రు. అక్కడి నుంచి మంచిర్యాలలోనే ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లిండ్రు. నాలుగు రోజులు వెంటిలేటర్ మీద ఉంచిండ్రు. మళ్లీ మంగళవారం పొద్దున హైదరాబాద్ నిమ్స్‌కు పంపిండ్రు. ఇక్కడికి వచ్చిన తర్వాత కూడా వెంటిలేటర్ మీదనే ఉంచిండ్రు. నా బిడ్డ ముక్కులో పైపులు పెట్టిండ్రు. ఏం మాట్లాడే పరిస్థితి లేదు. డాక్టర్లను అడిగితే ఆమె కిడ్నీల్లో నీరు వచ్చిందని చెబుతుండ్రు. ఆపరేషన్ ఏం అవసరం లేదు. ఇలా ఉంచితే మంచిగైతదని అంటున్నరు. మేం చిన్న పనులు చేసుకునే రైతులం. వాంకిడి మండలం దాబా మా ఊరు. తిన్న అన్నంలోనే ఏదో కలిసి ఇబ్బంది అయ్యిందంటున్నరు. ఏం చేయాలో అర్థమైతలేదు. నా బిడ్డ దగ్గరికే పోనిస్తలేరు. ఒక్కరే ఉండాలంటున్నరు. ఏమైందో చెప్పే పరిస్థితిలో నా బిడ్డ లేదు. మా బిడ్డ పానాలు కాపాడుండ్రి సారు.

- తుకారాం-మీరాబాయి, శైలజ తల్లిదండ్రులు

ఆరు రోజులైనా విద్యార్థినుల్లో సమస్య..

ఫుడ్ పాయిజన్‌తో 60మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం 21 మంది దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. మంగళవారం ఆరుగురు డిశ్చార్జి అవుతున్నారు. ఇంకా 16 మంది ఉంటారు. ఫుడ్‌పాయిజన్ జరిగి ఆరు రోజులు అయినా ఇంకా కొందరు విద్యార్థులకు వాంతులు, విరేచనాలు అవుతున్నాయి. ఇవాళ కూడా కొందరిని స్థానిక పీహెచ్‌సీకి పంపించాం. చౌదరి శైలజ పరిస్థితి కొంచెం క్రిటికల్‌గా ఉన్నది. ఆమె కోలుకోవాలని కోరుకుంటున్నాం.

- శ్రీనివాస్, ప్రిన్సిపాల్, వాంకిడి ఆశ్రమ పాఠశాల

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ముగ్గురికి నిమ్స్‌లో చికిత్స అందిస్తున్నాం. 10 మంది విద్యార్థులను డిశ్చార్జి చేయనున్నారు. దవాఖానలో చేరిన విద్యార్థులకు వైద్యం, వారి కుటుంబసభ్యులకు ఆహారం, ఇతర ఖర్చులు మొత్తం గిరిజనాభివృద్ధి సంస్థనే చెల్లిస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. తాగునీటిలో ఎలాంటి కలుషిత సంకేతాలు లేవని తేలింది.